ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 05-12-2025 సంపుటి : 1 సంచిక :169 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## పశ్చిమ దేశాలు మహిళల గౌరవాన్ని కించపరుస్తున్నాం

హిజాబ్ చట్టాన్ని గట్టిగా సమర్థించుకున్న ఇరాన్ అధినేత ఖొమేనీ

అమెరికాలో కుటుంబ వ్యవస్థ నాశనమైందంటూ వ్యాఖ్యలు

ఇస్లాంలో మహిళలకు అత్యున్నత గౌరవం ఉందని వెల్లడి



ఇరాన్ అత్యున్నత నేత అయాతుల్లా అలీ ఖొమేనీ మరోసారి హిజాబ్ చట్టాన్ని గట్టిగా సమర్థించుకున్నారు. పశ్చిమ దేశాలు సహా అమెరికాలోని పెట్టుబడిదారీ మిగతా 2లో

## ఐదేళ్లలో అణుయుద్ధం

వివాదాస్పద, ముక్కుసూటి వ్యాఖ్యలకు, గమ్మత్తైన జోస్యాలకు పెట్టింది పేరైన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి నోరు విప్పారు.

రానున్న ఐదు నుంచి పదేళ్లలో ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు.



వాషింగ్టన్: వివాదాస్పద, ముక్కుసూటి వ్యాఖ్యలకు, గమ్మత్తైన జోస్యాలకు పెట్టింది పేరైన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి మిగతా 2లో

## 16న వైఎస్ జగన్ నేతృత్వంలో గవర్నర్‌కు కోటి సంతకాలు అందజేత



- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అనూహ్య స్పందన
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన మిగతా 2లో

### పదోన్నతుల్లో నాన్న జీవితమే

# నాకు స్ఫూర్తి

**నా ఉద్దేశం అదే.. బాధ్యత అని నమ్ముతాను**

**నా పేషీలో ఉన్న అధికారులు కూడా అలాంటివాళ్లే**

**చిత్తూరు జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన**

కూటమి నేతలు, కార్యకర్తలతో సమావేశం

తన పేషీలోని అధికారులు కూడా సేవా దృక్పథం ఉన్నవారేనన్న పవన్

మినీ కలెక్టరేట్లు, ప్రమోషన్లు వంటి మంచి ఆలోచనలు చేస్తున్నారని వెల్లడి

క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే ప్రజలు నాయకుడిగా అంగీకరిస్తారని స్పష్టీకరణ

పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగానే భావిస్తానని వెల్లడి

పదోన్నతుల్లో తన తండ్రి జీవితమే స్ఫూర్తి అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

చిత్తూరు లో డీడీవో కార్యాలయంతో పాటు, రాష్ట్రంలోని 77 డీడీవో ఆఫీసులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు.

తన తండ్రి ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ కమిషనర్ స్థాయికి ఎదగడానికి ఏళ్ల సమయం పట్టిందని తెలిపారు.

పంచాయతీరాజ్ పరిధిలోనూ దశాబ్దాలుగా పదోన్నతులు లేవని, తన దృష్టికి వచ్చిందని, దీనిపై పూర్తి పారదర్శకతను పాటిస్తూ పదోన్నతులు కల్పించే బాధ్యతను తీసుకున్నానని తెలిపారు.

సుమారు 10 వేల మందికి రాజకీయాలకు అతీతంగా, సిఫార్సులు, ఒత్తిళ్లు లేకుండా పదోన్నతులు కల్పించామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం ఆదేశాలను త్వరితిగతిన క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు, ఫలితాలు సాధించేందుకు కార్యాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి.



పదోన్నతుల్లో తన తండ్రి జీవితమే స్ఫూర్తి అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. చిత్తూరు లో డీడీవో కార్యాలయంతో పాటు, రాష్ట్రంలోని 77 డీడీవో ఆఫీసులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మిగతా 2లో

### విద్యుత్ చార్జీలపై కూటమి ప్రభుత్వ

## వ్యాఖ్యలు హాస్యాస్పదం

'ఇది కూటమి ప్రభుత్వ తొందరపాటు చర్య'.. వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

చంద్రబాబు చెబుతున్న మాట ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్: షర్మిల

చంద్రబాబు మాటలు తీవ్ర హాస్యాస్పదం అన్న షర్మిల

17 నెలల్లో ప్రజలపై రూ. 15,485 కోట్ల భారం మోపారని ఆరోపణ

సర్దుబాటు ఛార్జీల భారాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్



విద్యుత్ చార్జీలపై కూటమి ప్రభుత్వ వ్యాఖ్యలు హాస్యాస్పదం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న అధిక విద్యుత్ ఛార్జీల భారంపై వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో తన నిరసనను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఇచ్చారు. విద్యుత్ బిల్లుల మోతతో ప్రజలకు కరెంటు షాకులు ఇస్తూ, సర్దుబాటు (ట్రూ అప్) పేరుతో గుండెపోటు తెప్పిస్తోందని షర్మిల ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 17 నెలల కూటమి పాలనలో ప్రజలపై మోపిన అధిక చార్జీల భారం అక్షరాలా రూ. 15,485 కోట్లు అని అన్నారు. వచ్చే రెండేళ్ల పాటు ఈ ట్రూ అప్ భారం మిగతా 2లో

## పోలవరం ప్రాజెక్టు పనులు 88 శాతం పూర్తి చేశాం



- పోలవరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు.
- ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పురోగతిపై కీలక వివరాలను వెల్లడించారు.

పోలవరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మిగతా 2లో

### 50 పైసలకు ఒక బిస్కెట్

## ఒక అగ్గిపెట్ట కూడా రాదు

**ఏపీలో అరటి రైతులను తక్షణమే ఆదుకోవాలి'**

ఏపీలో అరటి రైతులను తక్షణమే ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి.. కేంద్రాన్ని కోరారు.

ఏపీలో అరటి రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, వారిని వెంటనే ఆదుకోవాలన్నారు



ఏపీలో అరటి రైతులను తక్షణమే ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి.. కేంద్రాన్ని కోరారు. ఏపీలో అరటి రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, మిగతా 2లో

### పదవి పోయిన తర్వాత ఏపీలో

## ఎన్ని రోజులు ఉన్నావ్ జగన్

**టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌ది**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదవి పోయిన తర్వాత ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు.



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి పోయిన తర్వాత మిగతా 2లో

## ఢిల్లీ లాంటి పరిస్థితి హైదరాబాద్‌లో రాకుండా ఉండాలనే హిల్ట్ పాలసీ



- సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం.. బీఆర్ఎస్‌పై పీసీసీ చీఫ్ ఫైర్
- హిల్ట్ పాలసీ మీద బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.

హిల్ట్ పాలసీ మీద బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. నిరుద్యోగుల పొట్ట కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. ఢిల్లీ మొత్తం కాలుష్యంతో నిండిపోయిందని హైదరాబాద్ కు అలాంటి పరిస్థితి మిగతా 2లో

### హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం..

## ఇది ఆరంభం మాత్రమే

**రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదు**

**ఇండ్లు కట్టవచ్చని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కట్టవచ్చు**

**శ్మశాన వాటికలకు కూడా స్థలం లేదు**

హిల్ట్ పాలసీకి సంబంధించి ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ గురువారం పర్యటించారు.


నాడు పరిశ్రమలకు రాయతీపై విలువైన భూములు కేటాయించారని.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని తెలిపారు.

జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో రూ.75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని మాజీ మంత్రి అన్నారు.

కాలుష్యాన్ని నివారించాలని అనడంలో ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

రిజిస్ట్రేషన్ ధరలో 30 శాతం ఇచ్చి ఏమైనా చేసుకోవచ్చని ప్రభుత్వం అంటోందన్నారు.

ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు.



చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగం కావద్దని పారిశ్రామికవేత్తలను కోరారు. ఫ్యూచర్ సిటీ పేరిట అక్కడ, హిల్ట్ పేరిట ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరపణలు గుప్పించారు.

హిల్ట్ పాలసీకి సంబంధించి ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ మిగతా 2లో

### కేసీఆర్ పదేళ్ల పాలనలో మైనారిటీలకు

## అనేక సంక్షేమ పథకాలు



- షాదీముబారక్ స్కీమ్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్లు
- నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టీలకు ఫంక్షన్ హాళ్ల నిర్మాణం
- పదేళ్లలో చేసిన శంకుస్థాపన, ప్రారంభోత్సవ శిలాఫలకాలు తొలగిస్తున్న పీవీఆర్ మిగతా 2లో

## పశ్చిమ దేశాలు మహిళల గౌరవాన్ని కించపరుస్తున్నాం

విధానం మహిళల గౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. దేశంలో మహిళలు హిజాబ్ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తున్న తరుణంలో, ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.పాశ్చాత్య దేశాల్లో మహిళలను ఒక వస్తువుగా చూస్తూ, వారి ఆత్మగౌరవాన్ని కాలరాస్తున్నారని ఖొమేనీ విమర్శించారు. "మహిళల భద్రత, గౌరవం, మర్యాదను కాపాడటమే వారి హక్కులలో ప్రధానమైనది. దుష్ట పెట్టుబడిదారీ తర్కం మహిళల గౌరవాన్ని నాశనం చేస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ దేశాల్లో మహిళలు దోపిడీకి గురవుతున్నారని, సమాన పనికి పురుషుల కన్నా తక్కువ వేతనం పొందుతున్నారని ఆరోపించారు.అమెరికా సంస్కృతిపై విరుచుకుపడిన ఖొమేనీ, అక్కడ కుటుంబ వ్యవస్థ పూర్తిగా నాశనమైందని అన్నారు. "తండ్రిలేని పిల్లలు, క్షీణిస్తున్న కుటుంబ సంబంధాలు, యువతులపై ముఠాల దాడులు, స్వేచ్ఛ పేరుతో పెరిగిపోతున్న లైంగిక విశృంఖలత్వం.. ఇదీ వశ్చిమ దేశాల్లో కుటుంబాల పరిస్థితి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇస్లాంలో మహిళలకు స్వాతంత్ర్యం, గుర్తింపు, అభివృద్ధి చెందే అవకాశం ఉన్నాయని ఆయన వివరించారు. "ఇస్లాం దృష్టిలో మహిళ ఇంటికి ఒక పువ్వు లాంటిది. ఆమెను సేవకురాలిగా కాకుండా జాగ్రత్తగా చూసుకోవాలి" అని తెలిపారు.అయితే, ఖొమేనీ వాదనలకు, ఇరాన్‌లోని వాస్తవ పరిస్థితులకు పొంతన లేదని మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. ఏడేళ్ల వయసు నుంచే హిజాబ్ తప్పనిసరి చేయడం, బాల్య వివాహాలు, గృహ హింస నుంచి చట్టపరమైన రక్షణ లేకపోవడం వంటి తీవ్రమైన వివక్షను ఇరాన్‌లో మహిళలు ఎదుర్కొంటున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

## ఐదేళ్లలో అణుయుద్ధం

నోరు విప్పారు. రానున్న ఐదు నుంచి పదేళ్లలో ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు. అది దాదాపుగా అణుయుద్ధమే అవుతుందని కూడా అభిప్రాయపడ్డారు. "బహుశా అది అతి త్వరలో జరగనుంది. 2030 నాటికే, లేదా అంతకుముందే మొదలైనా ఆశ్చర్యం లేదు. అందుకు ఆస్కారం చాలా ఎక్కువగా ఉంది"అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. అయితే అది ఎలా మొదలవుతుందన్న దానిపై మాత్రం మస్క్ తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు.అణు తటస్థత తదితరాలపై ఎక్స్‌లో జరిగిన సంభాషణలో ఒక యూజర్ ప్రశ్నకు బదులిస్తూ మస్క్ ఈ మేరకు భవిష్యవాణి వినిపించారు. అణు భయంతో భారీ యుద్ధాలకు దిగేందుకు దేశాలన్నీ భయపడుతున్నాయని సదరు యూజర్ చేసిన వ్యాఖ్యలతో మస్క్ ఏకీభవించలేదు. "యుద్ధం తప్పదు గాక తప్పదు. ఐదు, లేదంటే మహా అయితే పదేళ్లలోపే ప్రపంచం అతి పెద్ద యుద్ధాన్ని చవిచూడటం ఖాయం"అని చెప్పుకొచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు కావడంలో మస్క్ కీలక పాత్ర పోషించడం తెలిసిందే. ఆయన ఎన్నికల ప్రచారానికి ఇతోధికంగా ఆర్థిక సాయం చేయడమే గాక ఎక్స్‌ను కూడా అందుకు విరివిగా వాడుకున్నారు.అందుకు ప్రతిగా మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా)లో భాగంగా తెరపైకి తెచ్చిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ) విభాగానికి మస్క్‌ను సారథిగా గత జనవరిలో ట్రంప్ నియమించారు.

## 16న వైఎస్ జగన్ నేతృత్వంలో గవర్నర్‌కు కోటి సంతకాలు అందజేత

కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజల నుంచి అనూహ్యమైన స్పందున వచ్చిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. వైఎస్సార్‌సీపీ జుల్లా పార్టీల అధ్యక్షులు, పార్లమెంటరీ పరిశీలుకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్, అనుబంధ విభాగాలు), రాష్ట్ర కార్యదర్శులు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సముున్వయకర్తలు, రాష్ట్ర కార్యదర్శులు (పార్లమెంట్)లతో బుధువారం రామకృష్ణారెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలా సాగిందన్నారు. సంతకాలు కోటి అనుకుంటే అంతుకుమించి వస్తున్నాయని చెప్పారు. ఇప్పటువరకు నియోజకవర్గ స్థాయిలో సేకరించిన సంతుకాలను ఈ నెల 10న జిల్లా పార్టీ కాుర్యాలయాలకు పంపాలని సూచించారు. 13న జిల్లా కార్యాలయాల నుంచి కేంద్ర కార్యాలయం తాడేుపల్లికి పంపాలని కోరారు. ఈ నెల 16న పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌కు కోటి సంతకాలు అందుజేయనున్నట్టు చెప్పారు.సేకరించిన సంతకాలన్నీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజల ముందు, మీడియా ముందు ప్రదర్శించి వారి సమక్షంలోనే బాక్సుల్లో సర్ది వాహనాల్లో పెట్టి నాయకులు జెండా ఊపి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమైన నాుయకులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 13న జిల్లా కేంద్రంలో కూడా అదే స్థాయిలో కార్య్రకుమం నిర్వహించి అక్కడి నుంచి రాష్ట్ర కార్యాలుయానికి పంపాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అధినేత వైఎస్ జగన్ ప్రత్యేకంగా చెప్పారని వెల్లడించారు. జిల్లా కేంద్రం నుంచి వేలాది మందితో ర్యాలీలు చేపట్టి రాష్ట్ర కార్యాలయానికి పంపాలన్నారు. పార్టీ అనుబంధ విభాగాలు కూడా ఇందులో కీలకపాత్ర పోషించాలని సూచించారు.

## పోలవరం ప్రాజెక్టు పనులు 88 శాతం పూర్తి చేశాం

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పురోగతిపై కీలక వివరాలను వెల్లడించారు.ఇప్పటివరకు ప్రాజెక్టు పనులను 88 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగితే, ప్రస్తుత ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 12 శాతం పనులను పూర్తి చేసిందని స్పష్టం చేశారు. రైట్ కనెక్టివిటీస్‌లో 82 శాతం, లెఫ్ట్ కనెక్టివిటీస్‌లో 62 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు.డయాఫ్రంవాల్ నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఇప్పటివరకు 950 మీటర్ల డయాఫ్రంవాల్ నిర్మాణం జరిగి, వాల్ పనులు 75 శాతం పూర్తయ్యాయని తెలిపారు. వర్షాకాలంలోనూ పనుల వేగాన్ని తగ్గించకుండా బట్రస్ డ్యామ్ పూర్తి చేసి వేగవంతం చేశామని, వచ్చే ఫిబ్రవరి నాటికి కొత్త డయాఫ్రంవాల్‌ను కూడా పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు అండగా నిలబడి, తొలి ఏడాదిలోనే రూ.2 వేల కోట్లు కేటాయించారని మంత్రి తెలిపారు.జగన్ పాలనలో విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తిరిగి ట్రాక్‌లో పెట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రాజెక్టులో ఎడమ ప్రధాన కాల్వ పనులను పూర్తి చేసి, 2026 నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలను తరలించే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తిచేసి, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## ఢిల్లీ లాంటి పరిస్థితి హైదరాబాద్‌లో రాకుండా ఉండాలనే హిల్ట్ పాలసీ

రాకూడదు అనే సీఎం రేవంత్ రెడ్డి హిల్ట్ పాలసీని తీసుకువచ్చారని అన్నారు. ఇది ఒక గొప్ప పాలసీ అని మహేశ్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ పాలసీ వల్ల ప్రజలకు అందుబాటులోకి భూముల ధరలు వస్తాయని చెప్పారు. పరిశ్రమలు హైదరాబాద్ నడిఒడ్డున ఉండటం వల్ల కాలుష్యం పెరిగిపోతుందని అన్నారుఅందుకే ఓఆర్ఆర్ బయటకు తరలించి వాటి స్థానంలో రెసిడెన్షియల్ ఏరియా చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇది పూర్తిగా నిశ్పక్షపాతంగా చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు గత పదేళ్లలో హైదరాబాద్ ని దోచుకుంటుంటే బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. సీఎం ఒక సామెత లాగా మాట్లాడిన వ్యాఖ్యల్ని పట్టుకుని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. కులం, మతం లేకుండా బీజేపీ వాళ్లకు పూట కూడా గడవదని విమర్శించారు. డీసీసీల ఎంపిక విషయంలో ఎలాంటి అసంతృప్తి లేదని స్పష్టం చేశారు.మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు.

## కేసీఆర్ పదేళ్ల పాలనలో మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు

కేసీఆర్ పదేళ్ల పాలనలో మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి అమలు చేశారని, ఆర్మూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులపై కాంగ్రెస్ అవినీతి కన్ను పడిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఆర్మూర్ పట్టణంలోని జీరాయత్ నగర్ లో గురువారం ఆయన 'నమస్తే ఆర్మూరు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మైనారిటీలతో సమావేశమై వారి యోగక్షేమాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మైనారిటీ పెద్దలు గత ప్రభుత్వం తమకు మంజూరు చేసిన ఫంక్షన్ హాలు నిర్మాణం నిలిచి పోయిందని జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆయన మైనారిటీ పెద్దలతో కలిసి ఫంక్షన్ హాలు నిర్మాణం పనులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో తాను వేసిన శంకుస్థాపన శిలాఫలకాన్ని తొలగించారని ఆయన చెప్పారు. కమిషన్ల కోసం కాంట్రాక్టర్ ను బెదిరించారని, తనకు అడిగినంత డబ్బులు ఇవ్వకుంటే నిర్మాణం పనులను ఆపు చేయాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి హుకూం జారీ చేశారని జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.కోటి నిధులు విడుదల కాకుండా అడ్డుపుల్ల వేసి నిలిపివేశారని మండిపడ్డారు.

## అసెంబ్లీకి రా.. : జగన్‌కు మంత్రి అచ్చెన్న సవాల్

అధికారం పోయే సరికి మాజీ సీఎం వైఎస్ జగన్‌కు రైతులు గుర్తుకువచ్చారా అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.వివిధ పంటల నష్టంపై వైసీపీ నేతలు చేపట్టిన ఆందోళనలు, ధర్నాలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. జగన్ హయాంలో వ్యవసాయశాఖకి తాళం వేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం 105 శాతం ఈ క్రాప్ చేసి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఏపీ నిలిచిందని అచ్చెన్న తెలిపారు. ప్రభుత్వం నేచురల్ ఫార్మింగ్‌కి పెద్దపీట వేస్తోందని తెలిపారు. జగన్‌కేమైనా అనుమానాలుంటే అసెంబ్లీకి రావాలని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

# తూర్పు తీరం.. రక్షణ కవచం





దాయాది దేశం పాకిస్థాన్‌కు చెందిన పీఎన్ఎస్ ఘాజీ (జలాంతర్గామి)పై 1971లో భారత నౌకాదళం వ్యూహాత్మకంగా దాడిచేసి విజయ బావుటాను ఎగరేయడంతో ఏటా డిసెంబరు 4న భారత ప్రభుత్వం 'నౌకాదళ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీ.

విశాఖలో ఉత్సవాలు ఇలా..: పదేళ్ల కిందటి వరకు ఏటా నవంబరు ఆఖరి గురు, శుక్ర, శని, ఆదివారాల్లో విశాఖలోని పైపులైను జంక్షన్ వద్ద పెద్దఎత్తున 'నేవీ మేళా'ను నిర్వహించేవారు. ఈ మేళాలో యుద్ధనౌకలు, క్షిపణులు, టార్పెడోలు, జలాంతర్గాముల నమూనాలను ప్రదర్శించేవారు. ఐఎన్ఎస్ శాతవాహన మైదానంలో హెలికాప్టర్, తదితర విన్యాసాలు ఉండేవి. అలాగే శుక్ర, శని, ఆదివారాల్లో నేవల్‌డాక్‌యార్డులో జెట్టీల వద్ద యుద్ధనౌకల సందర్శనకు నగర పౌరులను అనుమతించేవారు.

నవంబరు ఆఖరు, డిసెంబరు ఒకటి నుంచి కూడా ఆర్కేబీచ్ వద్ద భారత నేవీ యుద్ధనౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సిబ్బంది కవాతు, విన్యాసాలను మూడు రోజుల పాటు ప్రదర్శించి నాలుగో రోజు (డిసెంబరు 4న) తీరంలో ఎంతో అట్టహాసంగా వేడుక జరిపేవారు. ఈ వేడుకల్లో అతిథులకు సైనిక వందనం చేసేవారు.

కొవిడ్ తర్వాత కొంత విరామం వచ్చింది. గత ఏడాది ఒడిశాలోని పూరీ తీరాన నేవీ డే వేడుకలు జరపగా.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది కేరళలోని తిరువనంతపురం తీరంలో ఉత్సవాలు జరుపుతుండటం విశేషం.

జాతికి అంకితం: ప్రపంచస్థాయిలో శత్రుదేశాల నుంచి తలెత్తే ఎలాంటి ముప్పునైనా అలవోకగా ఎదుర్కొనేలా భారత నేవీ తన శక్తి సామర్థ్యాన్ని ఏటికేడాది పెంచుకుంటోంది. ఏడాదికాలంలో 12 యుద్ధనౌకలను జాతికి అంకితం చేసి రక్షణ సేవల్లోకి తీసుకున్నారు. వీటిలో ఉదయగిరి, హిమగిరి వంటి ప్రతిష్ఠాత్మక నౌకలు ఉండటం విశేషం. అలాగే వార్‌షిప్ డిజైన్ బ్యూరో ద్వారా అభివృద్ధి చేసిన నౌకగా ఉదయగిరి పేరుగాంచింది.

## హిల్ట్‌పాలసీపై పోరాటం కొనసాగిస్తాం.. ఇది ఆరంభం మాత్రమే

గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు పరిశ్రమలకు రాయతీపై విలువైన భూములు కేటాయించారని.. హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఇపుడు భారీగా పెరిగాయని తెలిపారు. జీడిమెట్ల ప్రాంతంలోని పారిశ్రామిక వాడలో రూ.75 వేల కోట్ల వరకు విలువ చేసే భూములు ఉన్నాయని మాజీ మంత్రి అన్నారు. రెండేళ్లలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఇండ్లు కట్టవచ్చని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కట్టవచ్చన్నారు. కానీ, ఇవేవీ చేయమంటున్నారని.. కనీసం శ్మశాన వాటికలకు కూడా స్థలం లేదన్నారు. కాలుష్యాన్ని నివారించాలని అనడంలో ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.రిజిస్ట్రేషన్ ధరలో 30 శాతం ఇచ్చి ఏమైనా చేసుకోవచ్చని ప్రభుత్వం అంటోందన్నారు. ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించిందని వెల్లడించారు. ప్రజల ఆస్తిని సరైన పద్ధతిలో వినియోగించాలని సూచించారు. ప్రజల కోసం వినియోగించాలని, గ్రీన్ ఇండస్ట్రీస్ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఆషాఢ సేల్ లాంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామిక వేత్తలు మోసపోవద్దని తెలిపారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత వెనక్కు తీసుకుంటామన్నారు. చట్టం తీసుకొచ్చి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగం కావద్దని పారిశ్రామికవేత్తలను కోరారు. ఫ్యూచర్ సిటీ పేరిట అక్కడ, హిల్ట్ పేరిట ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరపణలు గుప్పించారు. కోకాపేటలో వందల కోట్లు... జీడిమెట్ల ప్రాంతంలో కోటి రూపాయలు అంటే ఎలా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి... అవినీతి అనకొండ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు, దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారని... బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. హైదరాబాద్‌లో అందరికీ అవగాహన కల్పిస్తామని.. సమావేశాలు పెడతామని, న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. రౌండ్ టేబుల్ సమావేశాలు, అఖిలపక్ష సమావేశాలు పెడతామన్నారు. నిజ నిర్ధారణతో పాటు ధర నిర్ధారణ చేస్తామని కేటీఆర్ తెలిపారు. గ్రిడ్ పాలసీలో ఐటీ పరిశ్రమలు పెట్టమని చెప్పామని... దాన్ని ఎలా తప్పు పడతారని నిలదీశారు.

## 50 పైసలకు ఒక బిస్కెట్ ఒక అగ్గిపెట్ట కూడా రాదు

వారిని వెంటనే ఆదుకోవాలన్నారు. లోక్‌సభ జీరో అవర్‌లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఎంపీ మిథున్‌రెడ్డి. 'టన్ను 25 వేల రూపాయల ఉండే అరటి...ఇప్పుడు కిలో 50 పైసలకు ధర పడిపోయింది. 50 పైసలకు ఒక బిస్కెట్ ఒక అగ్గిపెట్ట కూడా రాదు. అరటి కోత ధర కూడా కనీసం రైతుకు దక్కడం లేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో ఉచిత పంటల భీమా, ఇన్పుట్ సబ్సిడీ? ప్రత్యేక రైళ్లతో అరటి సరఫరా చేశాం. తక్షణమే ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంటల బీమా ఇవ్వాలి. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. అరటి పండ్ల సరఫరాకు ఎక్కువ రైళ్లను ఏర్పాటు చేయాలి. అరటి రైతులకు మద్దతు ధర ప్రకటించాలి. నా నియోజకవర్గంలోని కోడూరు అరటి పంటకు కేంద్రంగా ఉంది. కేంద్ర బృందాలు ఈ ప్రాంతాన్ని సందర్శించి రైతుల కష్టాలను స్వయంగా చూడాలి . భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి' అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ అరటి రైతులు ప్రస్తుతం చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని, వారి కష్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ) ఎంపీ మిథున్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు.అరటి పండ్ల ధరలు దారుణంగా పడిపోయాయని, కిలో అరటి కేవలం 50 పైసలు మాత్రమే పలుకుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 50 పైసలకు కనీసం ఒక బిస్కెట్ లేదా అగ్గిపెట్టె కూడా రాదు. పంట కోయడానికి అయ్యే ఖర్చు కూడా రైతులకు ఇప్పుడు ఆంధ్రాలో రావడం లేదు" అని మిథున్ రెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లారు, తక్షణ సహాయం ఆవశ్యకతను నొక్కి చెప్పారు.వైసీపీ పాలనలో రైతులకు అండగా ఉన్న విధానాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఉచిత పంట బీమాతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ వంటి అనేక ప్రోత్సాహకాలు అందించేదని తెలిపారు. అది రైతులపై భారాన్ని తగ్గించిందని ఎంపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఆర్థికంగా చేయూత అందించడం ఎంతో అవసరమని తెలిపారు. అరటి ధరలు పడిపోవడం, సరైన మద్దతు లేకపోవడం వల్ల రైతులు అప్పుల పాలవుతున్నారని ఆయన సభకు వివరించారు.ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కేంద్ర బృందం ఏపీకి రావాలన్నారు. ప్రభావిత జిల్లాలో పర్యటించి రైతుల కష్టాలను చూడాలని, వారిని అడిగి సమస్యలను తెలుసుకోవాలని ఎంపీ మిథున్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. అరటి రైతుల సంక్షోభాన్ని అధ్యయనం చేసి, వారికి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా పంటల ధరలు స్థిరంగా ఉండేందుకు, నిల్వ సౌకర్యాలు మెరుగుపరచడానికి, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు కల్పించడానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కనెక్షన్ ప్రోగ్రామ్ ను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ టోల్ చెల్లింపులకు ఒకే వేదికగా పనిచేస్తుందన్నారు.

## పదవి పోయిన తర్వాత ఏపీలో ఎన్ని రోజులు ఉన్నావ్ జగన్

ఏపీలో జగన్ ఎన్ని రోజులు ఉన్నారో చెప్పాలని అన్నారు. ఆయన తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సవాల్ విసిరారు. విజయనగరంలో హోంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు హోంమంత్రి అనిత.జగన్ హయాంలో ప్రజా సమస్యలను పరిష్కరించకుండా గాలికొదిలేశారని మండిపడ్డారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. టిడ్కో ఇళ్లు పేదలకు అందకుండా చేసిన పాపం జగన్‌దని.. లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఆయుధాలు విడిచిపెట్టి మావోయిస్టులను లొంగిపోవాలని కోరుతున్నామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోలేమని... ఆపదలో ఉన్న వారిని సకాలంలో ఆదుకుంటామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.రాష్ట్రంలో స్క్రబ్ టైపస్ వైరస్ కలకలం రేపిన విషయం తెలిసిందే. అయితే ఈ వైరస్ పట్ల ఆందోళన వద్దని హోంమంత్రి అనిత అంటున్నారు.విజయనగరంలో జిల్లాలో పర్యటించిన ఆమె స్క్రబ్ టైపస్ వైరస్ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏమైనా లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి టెస్ట్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం వెనుకబడిన జిల్లా కాదని, వ్యవహాయ, ఇండస్ట్రీ పరంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. వచ్చే ఖరీఫ్, రబీకు సన్నద్ధమవుతున్నామని, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగం మీద చంద్రబాబు దృష్టి సారించారని, ధ్యానం కొనుగోళ్లలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హార్టికల్చర్ ప్రోత్సహించే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.గత టీడీపీలో హౌసింగ్ స్కీమ్ కింద రూపాయి పడి మిగతా డబ్బులు రాలేదో... వాళ్ళ గురించి కూడా డిస్కస్ చేశామని చెప్పారు. చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యకు పరిష్కారం చూపెడతామని, పేదలకు రూరల్లో మూడు సెంట్లు...అర్బన్‌లో 2 సెంట్లు స్థలం సర్వే చేస్తూ వారికి స్థలాన్ని కేటాయిస్తున్నామని వెల్లడించారు. స్థలం ఇచ్చిన ఏడాదిలోపే ఇళ్ల నిర్మాణం చేపడతామని హోంమంత్రి అని హామీ ఇచ్చారు.భారతదేశాన్ని సందర్శించే ప్రముఖులు ప్రతిపక్ష నాయకుడిని కలవడం అనేది ఒక సంప్రదాయంగా ఉండేది. కానీ ప్రస్తుతం ఆ సంప్రదాయాన్ని పాటించడం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలో ఈ సంప్రదాయం కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. "కానీ ఈ రోజుల్లో, విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు, నేను విదేశాలకు వెళ్లినప్పుడు, ప్రతిపక్ష నాయకుడిని కలవవద్దని ప్రభుత్వం వారికి సూచిస్తోంది. ఇది వారి విధానం, వారు ఎల్లప్పుడూ ఇలానే చేస్తున్నారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పర్యటనపై రాహుల్ గాంధీ స్పందిస్తూ, "మాకు అందరితోనూ సంబంధాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుడు భిన్నమైన దృక్పథాన్ని అందిస్తారు. మేము కూడా భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాము. ఇది కేవలం ప్రభుత్వం మాత్రమే చేసే పని కాదు. బయట నుంచి వచ్చే వ్యక్తులను ప్రతిపక్షం కలవడానికి ప్రభుత్వం ఇష్టపడదు." అని రాహుల్ గాంధీ అన్నారు. "మోడీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నియమాన్ని పాటించడం లేదు. ఇది వారి అభద్రతా భావం ' అని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్, గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు."విదేశీ ప్రతినిధులతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోదీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళ సాయంత్రం భారత్‌కు రానున్నారు. ఆయనకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. శుక్రవారం ఇరు దేశాల మధ్య అధికారిక సమావేశం జరగనుంది. ఈ కీలక పర్యటనకు ముందు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## విద్యుత్ చార్జీలపై కూటమి ప్రభుత్వ వ్యాఖ్యలు హాస్యాస్పదం

ప్రజల నెత్తిన పెనుభారంగా మారనుందని పేర్కొన్నారు. యూనిట్‌కు అదనంగా 40 పైసలు చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తూ, 'ఛార్జీలు పెంచను... మాట మీద కట్టుబడి ఉన్నాను' అని చంద్రబాబు చెప్పడం ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్! అని అన్నారు. ఇది మాట మీద కట్టుబడి ఉండటం కాదు అని, ప్రజలను మోసం చేయడమే!" అని వైఎస్ షర్మిల తీవ్రంగా ఆరోపణలు గుప్పించారు.సీఎం చంద్రబాబు నాయుడు నిజంగా ఇచ్చిన మాట మీద నిలబడాలన్నా, కూటమి ప్రభుత్వానికి ఛార్జీల భారం ప్రజలపై పడొద్దని చిత్తశుద్ధి ఉన్నా, తక్షణమే మూడు డిమాండ్లు అమలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. సర్దుబాటు భారం రూ.15,485 కోట్లను వెంటనే రద్దు చేయాలని కూటమి ప్రభుత్వానికి సూచించారు. ట్రూ అప్ పేరుతో ఇప్పటి వరకు వసూలు చేసిన రూ.3,000 కోట్లను ప్రజలకు 'ట్రూ డౌన్' రూపంలో తిరిగి చెల్లించాలన్నారు. ప్రస్తుతం?అమలవుతున్న ఛార్జీలలో 30 శాతం తగ్గింపును వెంటనే అమలు చేసి ప్రజలకు ఊరట కలిగించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై ఒక్క రూపాయి కూడా అదనంగా భారం మోపకుండా, ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని వైఎస్ షర్మిల అన్నారు. లేదంటే ప్రజల పక్షాన పోరాటాలకు తాము వెనకాడబోమని తెలిపారు.ఏపీలోని విజయవాడ భవానీపురంలో భవనాల కూల్చివేతలపై ఏపీపీసీ వైఎస్ షర్మిల ఘాటుగా స్పందించారు. సుప్రీంకోర్టు స్టే ఇచ్చినా విజయవాడ భవానిపురంలో 42 ఇండ్లను కనికరం లేకుండా కూల్చడం దారుణమన్నారు.ఇది కూటమి ప్రభుత్వ తొందరపాటు చర్య అని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. 25 ఏళ్ల నుంచి జీవనం సాగిస్తున్న స్థానికులకు నిలువ నీడ లేకుండా చేశారు. ఉన్న పళంగా కట్టుబట్టలతో రోడ్డున పడేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదన వింటుంటే గుండె తరుక్కుపోతుంది.ఎన్నికల్లో సమస్యను పరిష్కరిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చి ఇప్పుడు మొహం చాటేశారు. చివరికి సమస్య చెప్పుకునేందుకు వెళ్తే సీఎం చంద్రబాబు సైతం అపాయింట్మెంట్ ఇవ్వకుండా అడ్డుకోవడం అన్యాయమని వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో భవానిపురంలో ఇండ్లు కోల్పోయిన బాధితులను పిలిచి మాట్లాడండి. వారి వేదన వినండి. వారికి న్యాయం చేయండి. వివాదానికి పరిష్కారం చూపండి అని కాంగ్రెస్ పార్టీ పక్షాన వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబును విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ ఛార్జీలపై చేసిన వ్యాఖ్యలను ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు చెప్పడం ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్ అని ఆమె ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే సర్దుబాటు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై వేల కోట్ల భారం మోపిందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు."విద్యుత్ చార్జీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు తీవ్ర హాస్యాస్పదం. బిల్లుల మోతతో ఒకపక్క వాతలు పెడుతున్నారు. సర్దుపోటుతో గుండెపోటు తెప్పిస్తున్నారు. షాకుల మీద షాకులు ఇస్తూ ఇల్లు గుల్ల చేస్తున్నారు. మరోపక్క ఛార్జీలు పెంచమని తేనె పూసిన కత్తి మాటలు చెప్తున్నారు. 17 నెలల కూటమి పాలనలో ప్రజలపై మోపిన అధిక చార్జీల భారం రూ.15,485 కోట్లు. వచ్చే రెండేళ్ల పాటు ట్రూ అప్ ప్రజల నెత్తిన పెను భారమే.

# ఘనంగా పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతి వేడుకలు

**– సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల గోపి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



ఈ రోజున అమరావతి రోడ్డులోని భారత్ పేట మూడో లైన్ లో సేవా సదన్ కార్యాలయంలో ఘనంగా పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతి వేడుకలు చేశారు తొలుత చిత్రపటానికి పూలమాలలతోటి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిలభారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు హాజరై ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ తెలుగు సినిమా సంగీతాన్ని ఎవరెస్ట్ ఎత్తుకు చేర్చిన ఘనత ఘంటశాల మాస్టారుదని బెజవాడ నుంచి బ్రెజిల్ దాకా, పంజాబ్ నుంచి పారిస్ దాకా ఆయన ఖ్యాతి ఎరుగని వారుండరని తెలిపారు మిరియాల గోపి కుమార్ మాట్లాడుతూ గేయ రచయితలు అక్షరాలకు ప్రాణం పోసేస్తే ఆ మాటలను మల్లియల మాలికలు చేసి శ్రోతలను ఉర్రూతలూగించిన గళం ఘంటసాల మాస్టారు అని కొనియాడారు శిలలపై చిక్కిన శిల్పాల సరిగమలతో సమ్మోహనం చేసిన స్వరం ను ప్రపంచంలో ఎవరూ మర్చిపోలేరు అన్నారు ఈ కార్యక్రమంలో సేవా సదన్ అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మిరియాల గోపి కుమార్, అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మిరియాల ప్రసాదరావు, అబ్దుల్ ఖాదర్, బాలస్వామి,అన్నం రమేష్, ఆచారి, డేగల వెంకటేశ్వరరావు, కంబాల బాబురావు, అబ్దుల్ ఖాదర్, మాతృశ్రీ విద్యాసంస్థల అధినేత బండ్లమూడి గాంధీ, పి కృష్ణారావు, శివప్రసాద్, మధుబాబు, రాజశేఖర్, మబ్బు వెంకటస్వామి, నూతలపాటి వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, పి ఎల్ ఎన్ మూర్తి, ఆర్ పి ఎల్ నరసింహారావు, కోటేశ్వరరావు, రామారావు, సునీత తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# జాతీయ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్న అధ్యాపకుడు బాజీ



**డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:** శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 26 జాతీయ ఉపాధ్యాయ ఇన్స్పిరేషన్ అవార్డుకు పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం కన్నెగండ్ల గ్రామానికి చెందిన హిందీ అధ్యాపకులు షేక్ బాజీ ఎంపికయ్యారు. హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో మాజీ కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పెదకూరపాడు శ్రీ కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ లలిత బాబు ఇందిరాదేవిలు హిందీ అధ్యాపకులు బాజీని ఘనంగా సత్కరించారు.

# జాతీయ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్న అధ్యాపకుడు బాజీ




**డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:** శారదా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 26 జాతీయ ఉపాధ్యాయ ఇన్స్పిరేషన్ అవార్డుకు పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం కన్నెగండ్ల గ్రామానికి చెందిన హిందీ అధ్యాపకులు షేక్ బాజీ ఎంపికయ్యారు. హైదరాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో మాజీ కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పెదకూరపాడు శ్రీ కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ లలిత బాబు ఇందిరాదేవిలు హిందీ అధ్యాపకులు బాజీని ఘనంగా సత్కరించారు.

# రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు రావలసిన 1000 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తక్షణమే విడుదల చేయండి



తాడేపల్లిలోని కార్యాలయంలో కమిషనర్ అంబేద్కర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ )జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు,కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఈ రోజు గురువారం తాడేపల్లిలోని కమిషనర్,ఇన్స్పెక్టర్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో కమిషనర్ని కలిసి రాష్ట్రంలో గ్రామపంచాయతీల లో నిధులు లేక గ్రామపంచాయతీలకు, స్థానిక సంస్థలు రావాల్సిన రిజిస్ట్రేషన్స్ సర్ చార్జ్ నిధులు రూ.1000 కోట్లకు పైగా అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నది. నిధులు లేక గ్రామపంచాయతీలు , స్థానిక సంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని కమిషనర్ అంబేద్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రభుత్వానికి రిలీజ్ చేయాలని లేఖ పంపామని త్వరలో నిధులు రిలీజ్ అవుతాయని పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధులకు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంవత్సర కాలం నుంచి కొన్ని పంచాయితీలకు రెండు సంవత్సరాలకు పైగా కొన్ని పంచాయితీలకు రిజిస్ట్రేషన్ సర్ ఛార్జ్ పెండింగ్లో ఉన్నాయని తెలిపారు త్వరగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ అధికారులు నిధులను విడుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. చాలా పంచాయతీలు ఆదాయ వనరులు లేక ఇబ్బందులు పడుతున్నాయి అని తెలిపారు. కూటమి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న నిధులను గతంలో దశలు వారీగా విడుదల చేస్తూ వస్తుందని ఈ నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు

# మాజీ కౌన్సిలర్ మురళీకృష్ణ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



మున్సిపల్ మాజీ కౌన్సిలర్, రిపబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు సిద్ధులు గారి మురళీకృష్ణ ప్రధమ వర్ధంతి ఈరోజు శ్రద్ధాంజలి సభగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ చిత్రపటానికి రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధులు గారి ప్రసాద్, నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కామీ వెంకటేశ్వర్లు, జీవకుమార్ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవలో మురళీకృష్ణ చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు ఆయనకు నివాళులు అర్పించారు.

# వాహనాలకు ఎల్.ఈ.డీ లైట్లను తక్షణమే నిషేధించాలి



గ్రామీణ రహదారులపై తిరిగే వాహనాలకు ఎల్.ఈ.డీ లైట్లను తక్షణమే నిషేధించాలని ప్రజలు పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నారు ...

మోటార్ సైకిళ్ళు, ఆటోలు ప్రధానంగా ఎల్.ఈ.డి లైట్లు తో రావడంతో ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్ళల్లో ఫోకస్ పడి దారి కనిపించక ప్రమాదాలకు దారితీస్తుంది

కనీసం లైట్లకు డిమ్ము కొట్టరు ... ఆటోలకు సెంటర్లో ఒక్కటే ఎల్ఈడి లైట్ పెడతారు ... దూరంగా వచ్చే వాళ్ళకి అది ఆటోనా,టూవీలరా తెలియదు ...లైట్ ఎదుగా వచ్చే వాహనదారుల ముఖం మీద పడుతుంది ...వాళ్ళకు ఎటుపోవాలో దారి తెలియదు ...అలాగే కొన్ని మోటర్ సైకిళ్ళకు సెంట్రల్ లైట్ కాకుండా రెండు వైపులా మరో రెండు ఎల్ఈడి లైట్లు పెట్టడంతో ఎదురుగా వచ్చే వాహనదారులకు దానిని గుర్తించడం కష్టంగా ఉంటుంది ... డివైడర్లు ఉన్న జాతీయ రహదారులపైనే ఇటువంటి వాహనాలకు తిరగటానికి సౌకర్యం ఉంటుందేమో గాని ... మనలాంటి గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి “అందమైన” రహదారులపై తిరగటం ప్రమాదాలకు కారణం అవుతోంది ... ఈ లైట్లు ఫోకస్ కి ఎదురుగుండా గొయ్యిందో ,కంప చెట్లు ఉన్నాయో లేక స్పీడ్ బ్రేకర్ ఉందో కూడా తెలియదు. ఒక్కొక్క సారి దారి కనబడక రోడ్డు పక్కన కంప లోకి పోతున్నారు ...ఈ పరిస్థితుల్లో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ...చందమామ మీద పరిశోధనలకు భూగోళం నుంచి పంపించిన రోవర్లు క్షేమంగా తిరగ గలుగుతున్నాయి కానీ మహాఘనత వహించిన మన గ్రామీణ ప్రాంతాల రహదారులపై రోడ్ సైడ్ మార్జిన్ కనబడక ప్రయాణం చాలా కష్టంగా ఉంది..అందులో చీకటి పడితే క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేదాకా నమ్మకం లేదు ...కనుక ఈ దశలో పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకొని పట్టణంలోను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై ఎల్.ఈ.డి లైట్లతో ఏ విధమైన వాహనం తిరగకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమాలు





**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4 (గాయత్రి వార్తలు )రిపోర్టర్ : రంజిత్**

ప్రాణాంతక ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమేద్దామని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు నాయుడు పిలుపునిచ్చారు. స్థానిక కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలనీ, క్షణికావేశాలకు దగ్గరయ్యే పరిస్థితులకు దూరంగా ఉంటే ప్రాణాంతక వ్యాధిని తరిమికొట్టినట్టేనని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ నరసింహ వర్మ, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, పరంధామయ్య, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్ల ఫీజుల బాదుడు, ప్రభుత్వం కీలక ఆదేశాలు..!!

**– ఆంధ్రప్రదేశ్...**

**– ప్రైవేట్ పాఠశాలలు ఏదో ఒక కారణంతో విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాయి.**



పరీక్ష ఫీజులు కూడా వారి దోపిడీలో భాగమయ్యాయి. పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజుల్లోనూ భారీ గా వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ పరీక్షల విభాగం నిబంధనల ప్రకారం ఒక విద్యార్థి అన్ని సబ్జెక్టులకు కలిపి చెల్లించాల్సింది 125 రూపాయలైతే, అందుకు చాలా రెట్లు ఎక్కువగా విద్యార్థుల నుంచి ప్రైవేటు పాఠశాలలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఒక్కో విద్యార్థి నుంచి రూ.900 నుండి 2000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం పాఠశాల విద్యాశాఖ దృష్టికి వచ్చింది. కఠినంగా వ్యవహరించాలని అధికారులు నిర్ణయించారు. రూ. 125 కంటే అదనంగా ఎక్కడైనా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ స్పష్టం చేసారు. అదనపు వసూళ్లపై ఎంఈవోలు, డిప్యూటీ డీఈవో, డీఈవో, ఆర్జేడీలకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదుల ఆధారంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు...

# “జగన్ దురాగతాలను సవరిస్తూ, దేవస్థానాల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక చర్యలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:** గత వైసిపి పాలనా కాలంలో ధ్వంసం కాబడిన హిందూ ధార్మిక సంస్థలను, హైందవ జాతి మనోభావాలను కాపాడే బాధ్యతలను నిర్వర్తిస్తూనే, కులమతాలకు అతీతంగా ప్రజలను కంటికి రెప్పలా కాపాడటం ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని, చంద్రబాబు నాయుడు ధర్మ పాలనతోనే భక్తులలో సంతృప్తి సాధ్యం అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.మత సంబంధమైన విషయాలలో ఏకపక్షంగా వ్యవహరిస్తూ, హిందూ ధార్మిక సంస్థల మరియు దేవాలయాల అస్తిత్వాన్ని ప్రశ్నార్ధకం చేస్తూ జగన్ రెడ్డి మరియు అతని బృందం సాగించిన ఆటవిక దాడులు, దౌర్జన్యాల ఫలితంగా భ్రష్టుపట్టిన ధార్మిక సంస్థలను పునరుజ్జీవింప చేసిన ధర్మ పరిపాలకుడు మన చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. భక్తులకు సౌకర్యాలు, వసతులు కల్పించడంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం 72.7% శాతంతో మొదటి స్థానంలో నిలిచేలా చేయడంలో స్థానిక శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్ళిన అధికార యంత్రాంగానిదే అని హర్షం వ్యక్తం చేశారు.అటు రామతీర్థంలో వెలసిన మూల విరాట్టుకు జరిగిన అపచారం నుండి కోనసీమలో రథం దహనం, తిరుమల వేంకటేశ్వర స్వామిని దోచుకోవడం వరకు, ఎన్నో అకృత్యాలకు పాల్పడిన జగన్ రెడ్డి దురాగతాలను ఒక్కొక్కటిగా శుద్ధి



చేసుకుంటూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణలో మెరుగైన పనితీరు కనబరిచేలా కృషి చేస్తున్నదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మురళి నాయుడు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# “తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వాసులకు అన్నదానంతో అండగా నిలిచిన సుధీర్ రెడ్డి టీమ్”

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4(గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**



రోజులుగా తుఫాను ప్రభావం కారణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో, స్థానిక సమస్యలను తగ్గించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు వస్తున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి దేవస్థానం గిరిప్రదక్షిణ రోడ్డు సమీపంలో ఉన్న తుఫాన్ సెంటర్ కాలనీలో సుమారు 300 మంది కాలనీ వాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ చిట్టెం శ్రీకాంత్, యువ శేఖర్ ఆధ్వర్యంలో చేపట్టారు. అన్నదానం అందుకున్న కాలనీ వాసులు మాట్లాడుతూ “వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మేము బయటకు రావడం కష్టమైపోయింది. ఈ సమయంలో మమ్మల్ని గుర్తుంచుకుని అన్నదానం చేయడం వారి పూర్వజన్మ సుకృతం. వారి కుటుంబ సభ్యులు స్వామి%-%అమ్మవారి ఆశీస్సులతో చల్లగా ఉండాలి” అని ఆశీర్వదించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ చిట్టెం శ్రీకాంత్, యువ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వేగవంతం వైపు తొట్టంబేడు ప్రారంభమైన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం

**తొట్టంబేడు మండలం, డిసెంబర్ 4 గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్** తొట్టంబేడు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసే దిశగా మరో కీలక అడుగు పడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డివిజనల్ అభివృద్ధి అధికారి (%ణఋ%) కార్యాలయం గురు వారం అధికారికంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి






శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. హాజరైన వెంటనే ఎమ్మెల్యే కి %ణఋ% సుస్మిత మరియు ఇతర విభాగాధికారులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయ నిర్మాణం, సిబ్బంది నియామకం, భవిష్యత్ సేవల రూపురేఖలు వంటి అంశాలపై అధికారులు ఆయనకు వివరాలు ఇవ్వడం జరిగింది. తర్వాత ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులు కలిసి పాల్గొన్నారు. తొట్టంబేడు మండల అభివృద్ధి, గ్రామీణ వసతుల బలోపేతం, తుపాన్ ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణ వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లుచెంచయ్య నాయుడు సమాచారం. ఈ కార్యక్రమంలో తొట్టం బెడు ఇంచార్జ్ ముని రాజా నాయుడు, మార్కెట్ కమిటీ చెర్మన్ చెంచయ్య నాయుడు, %ణఋ% సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి లో వర్షాలు విద్యుత్, పంట నష్టాలపై కలెక్టర్‌కి నివేదిక

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావాన్ని కలెక్టర్‌కు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన పరిస్థితిని తక్షణం పునరుద్ధరించడానికి, అలాగే వరదల ప్రభావిత ప్రాంతాల్లో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాల వల్ల పంట నష్టాలు వచ్చిన రైతులకు వెంటనే సాయం అందించడమే కాకుండా, వరద నీరు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న కాలనీలను గుర్తించి తగిన సహాయక చర్యలు చేపట్టమని అభ్యర్థించారు. సభ్యులు కలెక్టర్‌కి అధికారులన్నీ ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు తక్షణ సేవలు అందించేలా చూడమని విజ్ఞప్తి చేశారు.

# ఏరులై పారుతున్న బెల్ట్ షాపులలో మద్యం దందా

**కుక్కునూరు మండలం లో ఉన్నటువంటి రెండు వైన్ షాపులు**
**1, చాముండేశ్వరి వైన్స్ కుక్కునూరు**
**2, శ్రీ శ్రీనివాస వైన్స్ ఉప్పేరు**

ఈ రెండు షాపుల నుండి ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం వైన్స్ షాపు నుండి ఆ యొక్క షాప్ తాలూకా మనిషి స్కూటర్ మరియు ఆటోల ద్వారా కుకునూరు మండలంలో ఉన్నటువంటి ప్రతి కిరాణా షాపులకు మద్యం అక్రమ సరఫరా చేస్తున్నారు విషయాన్ని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ అధికారులకు తెలియపరిచాము అయినప్పటికీ కూడా ఈ యొక్క షాప్ యజమానుల మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదు అదే విదంగా ఇట్టి బెల్ట్ షాపులు పైన ఎన్ని కేసులు నమోదు చేశారు అని ఎక్సైజ్ అధికారులను కోరగా ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు అని చెప్పడం గమనార్హం ప్రతి చిన్న కూరగాయల షాపులలో మరియు తోపుడు బండ్ల వ్యాపారస్తులు దగ్గర డిజిటల్ పేమెంట్స్ నడిచే ఈ రోజులలో వైన్ షాపుల దగ్గర వందలు, వేలు, ఐదు వేలు చెల్లించే క్రమం లో డిజిటల్ పేమెంట్ లేకపోవడం మరీ విడ్డురం గా ఉంది ఇదేంటని వైన్స్ షాపు యాజమాన్యాన్ని అడిగితే క్యాష్ మాత్రమే తీసుకుంటాము డిజిటల్ పేమెంట్ ఇక్కడ చెల్లదు అని సమాధానం చెబుతున్నారు లికూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 99/- రూపాయలకు లభించే మద్యం సీసా మన వైన్స్ షాపులలో లభించడం లేదు ఇదే 99/- రూపాయల మద్యం సీసా మండలం లో ఉన్నటువంటి ప్రతి బెల్టు షాపులలో 150/- రూపాయులకు లభిస్తుంది కొన్ని మద్యం రకాల బ్రాండ్స్ , ముక్కు , ఈ రకం బ్రాండ్స్ వైన్స్ షాపు లలో లభించవు కానీ ఇవే రకం బ్రాండ్స్ మన కుక్కునూరు మండలం ఉన్నటు వంటి అన్నీ బెల్ట్ షాపులలో ప్రతి సీసా కు 60/- రూపాయలు చొప్పున అధిక ధరకు విక్రయిస్తున్నారు ఈ విషయం



పైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుచున్నాము
ఇట్లు భారతీయ జనతా పార్టీ
కుక్కునూరు మండల కమిటీ

# కోనేటి జగదీశ్వరరావు మృతి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:రిపోర్టర్: రంజిత్**



పూర్వపు శ్రీరామ మహల్ థియేటర్ అధినేత కోనేటి మహేష్ తండ్రి కోనేటి జగదీశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసినివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు.సంతాపం తెలిపిన వారిలో పోలసామి షణ్ముగం,పోలసామి స్వర్ణ మూర్తి, కొంటా ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కారకొల్లు ప్రజల ఇబ్బందులకు స్వయంగా స్పందించిన ఎమ్మెల్యే

**- తక్షణ చర్యలకి ఆదేశాలు**

**తొట్టంబేడు, డిసెంబర్ 4 (గాయత్రి వార్తలు) రిపోర్టర్ : రంజిత్**
దిత్వా తుపాన్ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజల రవాణా పూర్తిగా దెబ్బతిన్నది. తొట్టంబేడు మండలం కారకొల్లు గ్రామం వద్ద కాలువ ఉధృతంగా ప్రవహించడం వల్ల వారం రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కారకొల్లు గ్రామానికి చేరుకున్నారు. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, సంబంధిత మంత్రివర్గ సభ్యులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. అదేవిధంగా, పెద్ద కన్నలి %ూ% సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి , తుపాన్ కారణంగా నష్టపోయిన కుటుంబాలకు పరిహారం చెల్లించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంలో, స్థానిక నాయకుడు కన్నలి ప్రతాప్ రెడ్డి, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా %ూ% కాలనీ వాసులకు అందజేశారు. తుపాన్ ప్రభావిత కుటుంబాలకు ఇది కొంత ఊరటనిచ్చిన చర్యగా స్థానికులు అభిప్రాయపడ్డారు.దఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఇంచార్జ్ మునిరాజ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు





# అత్యంత వైభవంగా దత్తాత్రేయస్వామి జయంతి వేడుకలు

**తొట్టంబేడు, డిసెంబర్ 4, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



మండలంలోని పెద్ద కన్నలి పంచాయితీ కొత్త కన్నలి గ్రామంలో సద్గురు శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు శ్రీశ్రీశ్రీ సద్గురు దత్తానంద్ మహారాజ్ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం స్వామి వారికి శోడోపచార పూజ, సుగంధద్రవ్యములతో అభిషేకములు, దత్త హెూమం నిర్వహించారు.మధ్యాహ్నం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం భజన కార్యక్రమం చేసి మంగళ హారతులతో స్వామిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దత్త భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.